విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

స్పందనకు 410 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి లతో కలసి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులో పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో 410 అర్జీలు స్వీకరించారు. తొలుత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని (జాతీయ ఐక్యతా దినోత్సవం) పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి తదితరులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కబడ్డీ టీంకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ క్రీడా విభాగం వారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబాడీ టీమ్‌ను అన్ని జిల్లాల నుండి వచ్చిన కబడ్డీ క్రీడాకారుల నుండి రాష్ట్ర కబడ్డీ జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన 13 మంది జట్టు జాతీయ పోలీస్ క్రీడలలో కబడ్డీ విభాగంలో పోటీ పడనుంది. ఈ జట్టు గత రెండు నెలలుగా 3వ పటాలం, ఎపిఎస్‌పి, కాకినాడలో శిక్షణ పొందుతూ పూణేలో జరగబోయే 69వ ఆల్ ఇండియా పోలీస్ క్రీడలు 2022లో పాల్గొనబోతుంది. రాష్ట్ర పోలీస్ కబడ్డీ జట్టు సభ్యులు 13 మందిని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పేరుపేరున అభినందించి, వారు పోటీలో పాల్గొని క్రీడా స్ఫూర్తితో ఆడి, విజయం సాధించి, రాష్ట్ర పోలీసు శాఖాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు 3వ పటాలం, ఎపిఎస్‌పి అసిస్టెంట్ కమాండెంట్ రవి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సంగమేశ్వరం రోడ్డులో అసాంఘిక కార్యకలాపాలు

విశాలాంధ్ర - మండపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడిద సంగమేశ్వరం రోడ్డు అధ్వాన్నంగా వుంది. రాత్రైతే ఈ రోడ్డు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. మందు బాబులు దీన్ని అడ్డాగా మార్చుకుని అసాంఘిక కార్యకలాపాలు విచ్చల విడిగా సాగిస్తున్నారు. ఆరు బయట మలవిసర్జనకు పాల్పడడంతో రోడ్డంతా దుర్వాసనతో నిండి పోతోంది. కార్తీక పర్వదినాలు సందర్భంగా గ్రామ ప్రజలు, చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు సంగమేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. దారి పొడవునా నడిచి వెళ్ళే వారికి ప్రయాణించే వారికి దుర్గంధం కారణంగా ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తూతూ మంత్రంగా రోడ్డు మీద బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకోకుండా రోడ్డుపై మలవిసర్జనలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నేటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి పట్టణంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్లు ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కేపి కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ కే శ్రీనివాసరావు నేతృత్వంలో సోమవారం పట్టణంలోని ప్లాస్టిక్ ఫ్లెక్సీల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళవారం నాటికి పట్టణంలో ఏ దుకాణదారుడు వద్ద కూడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు కనపడరాదని, ఉంటే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

జోరుగా వరి కోతలు

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో వరి కోతలు జోరుగా సాగు తున్నాయి. కొనుగోలు కేంద్రాలు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు ముందస్తు చర్యలుగా కోతలను వేగంగా జరుపుతున్నారు. ప్రస్తుతానికి మండల వ్యాప్తంగా ఎక్కడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోలేదు. బయట దళారుల వద్ద 75కేజీ ధాన్యం ధర 1400 నుండి 1500 రూపాయలు పలుకుతోందని రైతులు చెబుతున్నారు. ఒక ఎకరాకు 35 నుండి 40 కట్టలు దిగుబడి వస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కోతలు పెరిగే కొద్దీ దళారులు రేటు తగ్గించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు సత్వరం స్పందించి కొనుగోలు కేంద్రాలు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలో ఉన్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు సోమవారం జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ఎస్ ఆర్‌కె ప్రసాద్ ఉద్యోగులందరి చేత అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ అవినీతి ఎక్కడ జరిగినా ఉపేక్షించరాదని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ నిబద్ధతతో, నిష్టతో పనిచేయాలని కోరారు. హెచ్‌ఆర్ డిప్యూటీ మేనేజర్ కోటేశ్వరరావు వారం పాటు జరిగే కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ ఉద్యోగులకూ, మహిళలకూ, పిల్లలకూ అవినీతికి వ్యతిరేకంగా వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు నరసింగరావు, కుమార్, ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జరిగిన విజిలెన్స్ క్విజ్ పోటీలో పలువురు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పదవీ విరమణ రోజు పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : దేశ నిర్మాణంలో పెన్షనర్ల సహకారాన్ని గుర్తిస్తూ, వారి పదవీ విరమణ రోజునే పెన్షన్ చెల్లింపు ఆర్డర్లను అందజేయడం ప్రయాస్ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం అని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-1, ఆర్ఓ, రాజమండ్రి మనోజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఇది వృద్ధులను గుర్తించి, వారి పదవీ విరమణ చేసే అత్యంత శుభదినాన సత్వర సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించే ఒక మంచి ప్రభుత్వ పథకం అన్నారు. సోమవారం భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయ ప్రాంగణంలో "ప్రయాస్" ఫంక్షన్‌ను నిర్వహించి, అక్టోబర్ 2022లో పదవీ విరమణ చేస్తున్న దాదాపు 15 మంది పెన్షనర్‌లకు పిపిఓ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కమిషనర్ - 1 మనోజ్ కుమార్ మాట్లాడుతూ పదవీ విరమణ రోజునే పింఛను చెల్లింపు ఆర్డర్‌లను అందజేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు.

వికాస ద్వారా వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర - కాకినాడ : కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్న ఐదుగురు అభ్యర్థులు వికాస ద్వారా వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరు సోమవారం స్పందన హాలులో కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డిఆర్ఓ కె. శ్రీధర్‌రెడ్డి, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు పాల్గొన్నారు.

కార్మిక హక్కులు కాపాడుకుందాం

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద ఏఐటీయూసీ నగర కార్యదర్శి టి అన్నవరం ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా ఏఐటీయూసీ పతాకాన్ని తాటిపాక మధు ఆవిష్కరించారు. కేకును తోకల ప్రసాద్ ఇతర కార్మికులు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఈ రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, కాంట్రాక్ట్ విధానాన్నే రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఈ హామీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమైందని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేస్తానని చెబుతూనే ఆప్కాస్ విధానాన్ని తీసుకొచ్చారని, పర్మినెంట్ చేస్తారని ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న కార్మికుల ఆశలు అడియాసలుగా మిగిలాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో ఆప్కాస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ ఇతర రాష్ట్రాల వలే పర్మినెంట్ చేయాలని మధు డిమాండ్ చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోని లేని విధానాలు ఈ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర ధరలు, భవన నిర్మాణ కార్మికుల ముడి సరుకులపై అధిక ధరలు, జిఎస్టి, ఇంటి పనులు, ఆర్టీసీ చార్జీలు, విపరీతంగా పన్నులు పెంచారని అన్నారు. చెత్త పై యూజర్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్, భవన నిర్మాణ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, ఆర్టీసీ, యానిమేటర్స్, బేవరేజెస్, అద్దె బస్సుల, జట్లు లేబర్ యూనియన్, గూడ్స్ వర్కర్స్ యూనియన్ తదితర యూనియన్ల ఆధ్వర్యంలో అడ్డాల వద్ద జండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్కిల్ నాయకులు లక్ష్మణ్, అప్పన్న, వీరనారాయణ, బడ్జెట్ సత్యవతి, భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు వెంకీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో : మోదీ ప్రభుత్వం చేపడుతున్న ఆర్థిక విధానాల వల్ల లక్షలాదిమంది కార్మికులు రోడ్డున పడుతున్నారని, దేశంలో మతం, కులం, ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నారని ఈ క్రమంలో మోదీ ఇంటికి వెళ్తేనే కార్మిక హక్కులను కాపాడుకుంటామని ఏఐటీయూసీ జిల్లా నాయకులు తాటిపాక మధు, జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని తూర్పుగోదావరి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి జట్లు లేబర్ అపరాల సెక్షన్ కార్మిక సంఘం దేవి దేవి చౌక్ ప్రాంతాలలో ఘనంగా జండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఐటియుసి నేత గురుదాస్ గుప్తాకు నివాళులు అర్పించారు. రాంబాబు మాట్లాడుతూ ఏఐటీయూసీ పోరాట ఫలితంగా ఏర్పడిన కార్మిక హక్కులను మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ క్రమంలో అన్నివర్గాల ప్రజలు, కార్మికులు సంఘటితమై పోరాటం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, జట్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్లా రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాళం వెంకటేశ్వరరావు,

రాజమహేంద్రవరం దేవీచౌక్ సెంటరులో

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్, అధికార బాడి సభ్యులు పెంట దేవుడు బాబు, కాళ్ళ అప్పలనాయుడు, వెంకట్రావు, తదితరులు నాయకత్వం వహించారు.

కాకినాడలో : స్థానిక జీజీహెచ్ ఆవరణలో ఏఐటీయూసీ అనుబంధ కార్మికసంస్థ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుడ్డిగ స్వామిబాబు మాట్లాడుతూ కార్మికులకు కనీసవేతన చట్టం, వారాంతపు సెలవులు, పనివేళల చట్టం పోరాడి సాధించిన ఘనత ఏఐటీయూసీదేనన్నారు. అధ్యక్షుడు కట్టిమేను మోహనరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ పోరాటస్ఫూర్తితో అనుబంధ వైద్య ఉద్యోగుల సంఘం గత 69 సంవత్సరాలుగా ఉద్యోగ హక్కులకోసం పోరాడుతుందన్నారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ జీజీహెచ్‌శాఖవద్ద పతకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులు కలిసి పోరాడితేనే హక్కులు సాధించుకోగలమన్నారు. జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు పీఎస్ నారాయణ మాట్లాడుతూ ఏఐటీయూసీ 102ఏళ్ళుగా కార్మికహక్కులకోసం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు, సహాయ కార్యదర్శి వి.సత్యనారాయణ, అస్రాహుసేన్, ఎస్‌కే అలీషా, కె.పండు, కుమారస్వామి, ప్రసాదరావు, ఎస్వీవీ సత్యనారాయణ, చక్రధర్‌యాదవ్, గంగాభవాని, రత్నజ్యోతి, పద్మావతి, కస్తూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో : కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని సీపీఐ రాజోలు నియోజక వర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ నాయకులు దేవ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. రాజోలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జరిగిన ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1920లో ఆవిర్భవించిన ఏఐటీయూసీ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘమే కాకుండా కార్మిక ఉద్యోగుల ప్రయోజనాలను హక్కులను కాపాడి అనేక విజయాలను సాధించిందన్నారు. తొలుత ఏఐటీయూసీ జండాను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాఘవేంద్ర రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పి ఆనంద్, ఆసుపత్రి ఏఐటీయూసీకార్యదర్శి ప్రతాప్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో : రామచంద్రపురంలో బీర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ దగ్గర యూనియన్ అధ్యక్షులు ఎం వరహాల రాజు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ దగ్గర ఆ యూనియన్ సీనియర్ నాయకులు పిఎస్ నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ దగ్గర యూనియన్ అధ్యక్షులు బండి సత్యనారాయణ ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టాలిన్, వి. గోపాలరావు, పిఎస్ నారాయణ, పి. రాము మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ఏఐటీయూసీ అనేక పోరాట ద్వారా చట్టాలు తెచ్చిందన్నారు. అసంఘటిత కార్మికులందరూ ఐకమత్యంగా ఉండి, పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు తోట సూరిబాబు, సత్యనారాయణ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విఎల్ నారాయణ, డిఎం రావు, సిహెచ్ నాగరాజు, జి గన్నయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి. రాజు, ఏ మాచర్ల రావు, వి. సతీష్ కుమార్, మీసాల గోపి, నిమ్మకాయల అప్పారావు, ప్రజానాట్యమండలి కళాకారులు ఎం. ప్రేమానందం, వి. రాంబాబు, జి. కృష్ణ, కె. చంద్రరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేశారు.

పెద్దాపురంలో : ఏఐటీయూసీ 103 వ్యవస్థాపక దినోత్సవం పెద్దాపురంలో జట్లు లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గుడి దగ్గర జట్లు లేబర్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియుసి జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ముందుగా ఏఐటియుసి జెండాను యూనియన్ అధ్యక్షులు బొట్ట త్రిమూర్తులు ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ఏఐటీయూసీ ఏర్పడిందని ఆనాటి నుండి నేటి వరకు కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. జట్లు, లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా సమస్యలు పరిష్కారం అయ్యాయ న్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ అల్లు బాలాజీ, మజ్జి సత్యనారాయణ, ఎస్ వెంకట అప్పారావు, రేఖ రామకృష్ణ, కొన్నూరి వెంకన్న, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జీజీహెచ్‌లో

రాజోలులో

రామచంద్రాపురంలో

పెద్దాపురంలో

అగ్రిగోల్డ్ బాధితులకిచ్చిన హామీని అమలు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సోమవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాల్లో పూర్తి న్యాయం చేకూరుస్తామని, కోర్టు విషయం, కంపెనీ సంగతి తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు పదే పదే ఆయాసభలలో వాగ్దానాలు ఇచ్చారని తెలిపారు. రూ. 20 వేల లోపు డిపాజిట్లు చేసిన బాధితులకు న్యాయం చేకూర్చినందుకు అభినందనలు తెలియచేస్తూ, మిగిలిన ఖాతాదారులందరికీ పూర్తి మొత్తాలను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేత అటాచ్మెంట్ చేయబడిన వేల కోట్ల కంపెనీ ఆస్తులను విక్రయించి, లేక తనఖా పెట్టి, లేదా ప్రభుత్వమే కొనుగోలు చేసికొని బాధితుల సొమ్మును సత్వరమే ఇప్పించాలని ఆయన అన్నారు. నిరసన అనంతరం డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా ఎస్సీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి టి అన్నవరం, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కర్రి చంద్రశేఖర్, జె. బాబు, సిహెచ్ వీర్రాజు, బి. శ్రీనివాస్, కె. భాగ్యరాజు, శ్రీరాంప్రసాద్, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ బాప్టిస్ట్ చర్చి నూతన పాలకవర్గం ప్రమాణం

విశాలాంధ్ర - తుని : పట్టణంలో రమా థియేటర్ వద్దగల ప్రధాన చర్చి సెయింట్ బాప్టిస్ట్ చర్చి నూతన కార్యవర్గం ఏర్పాటు అయినట్లు నూతన కార్యదర్శి డి. అమర్నాథ్ సోమవారం తెలిపారు. చర్చి నూతన అధ్యక్షుడుగా బీవిజి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా నిర్మలా జ్యోతి, కార్యదర్శిగా అమర్నాథ్, ఉప కార్యదర్శిగా సుకుమార్, కోశాధికారిగా పాల్ రమేష్, ఉప కోశాధికారిగా డివిఎల్ బాబు ఎన్నుకోబడ్డారని అమర్నాద్ తెలిపారు. ఆదివారం కమిటీని ఎన్నుకోగా నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టిందని తెలిపారు. చర్చి అభివృద్ధికి సీనియర్ల సహాయంతో ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.

దళిత మహిళా సర్పంచ్ పై వేధింపులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : అధికార పార్టీ అండదండలతో టీడీపీలో ఉన్నామని అక్కసుతో వేధింపులకు గురి చేస్తున్నారని కొండెవరం సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కొండవరం గ్రామ ప్రజలు నమ్మకంతో పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందించారని, వారి మౌలిక వసతులకు, గ్రామ అభివృద్ధికి పాటుపడుతుంటే, ఉప సర్పంచ్, ఎంపీటీసీ-2 భర్త, ఆటంకం కలిగిస్తున్నారని వారు చెప్పినట్లు వినకపోతే సర్పంచ్ పదవిని చేయనీయమని బెదిరిస్తున్నట్లు వేమగిరి చెల్లయమ్మ వివరించారు. దీనిపై ఉన్నతాధికారులకు సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందించినట్లు సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ తెలిపారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

విజేతగా తూర్పుగోదావరి జట్టు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఏడవ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నువ్వా నేనా అన్నట్లు జరిగాయి. అమలాపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఫ్లడ్ లైట్ల వెలుగులో జరిగిన పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఫైనల్స్ తూర్పుగోదావరి, కర్నూలు జట్లు తలపడ్డాయి. 35:27 పాయింట్లమధ్య జరిగి తూర్పుగోదావరి విజేతగా నిలిచింది. రాష్ట్ర స్థాయిలో అమలాపురం హైస్కూల్ వేదికగా జరిగిన బాస్కెట్ బాల్ పోటీలకు పోటీలకు జిల్లా ఎస్పీ పి.సుధీర్ కుమార్ రెడ్డి, మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఇంటి వద్ద నుండి తాళ్ళపూడి మెయిన్ రోడ్‌లో గల జిరాక్స్ తీయించుటకు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. పాస్‌పోర్ట్ నంబరు **M6616182** ఫైల్ నెంబరు **VS206 8290035715**, **తేది : 23-2-2015** అయి వున్నది. ఎవరికైన దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఉదత వీరేంద్రకుమార్, తండ్రి వీర్రాజు
డోర్ నెం: 2-88, తాళ్ళపూడి మండలం
తాళ్ళపూడి, తూర్పు గోదావరి జిల్లా.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-ఎటపాక : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏటపాక మండలంలో నల్లకుంట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు సోమవారం ప్రారంభించారు. ఎటపాక మండలం చోడవరం ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణ వేణి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. తొలుత క్రీడాజ్యోతి ప్రజ్వలన వెలిగించి అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లా డుతూ విద్యార్థుల మానసిక వికాసానికి దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. . ఈ కార్యక్రమానికి మండల క్రీడల కన్వీనర్ విద్యాశాఖ అధికారి బాలరాజు,ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు, డెప్యూటీ వార్డెన్ సోడే నారాయణ, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ సోడే నాగిరెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అపక రమేష్, నవలం కన్నారావు,పెనుబల్లి లక్ష్మణరావు, చిచ్చడి రాధాకృష్ణ, బొగ్గ వెంకట్ ,కుంజ రమేష్ ,పాయం భువనేశ్వరి,జల్లి లక్ష్మణరావు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల శంకరయ్య, సత్యనారాయణ ,సరియం రాజులు ఉపాధ్యాయులు కణితి శేఖర్, మిడియం సుజాత, శ్రీశైలం,సున్నం. లక్ష్మీ పాల్గొన్నారు.

పట్టా మార్పిడి ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ఎటపాక : పట్టా మార్పిడి కార్యక్రమం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిటిసి గొంగడి వెంకట రామి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుండాల లో సర్పంచ్ గుండి సీతా మహాలక్ష్మి అధ్యక్షతన పట్టా మార్పిడి పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ పట్టా దారులందరు పట్టా మార్పిడి, వారసత్వం సవరణ లు చేసువచ్చునని, ప్రతి ఒక్కరు గ్రామ సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తోట శశి కుమార్, పురుషోత్తా పట్నం సర్పంచ్ బుద్ధా ఆది నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల్లో నాణ్యత పాటించాలి

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలోని పట్టుచీర గ్రామంలో ఎంపిపి పాఠశాలలో నాడు, నేడు ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సర్పంచ్ సరోజిని,యంపిటిసి,కమల సోమవారం భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ... నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నాడు నేడు పనుల్లో నాన్యత పాటించాలన్నారు. ఆధునిక హంగులతో పాఠశాల ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాయం సారక్క, వైస్ చైర్మన్, సోందే నాగలక్ష్మీ, హెచ్. యం.వీరస్వామి, వాసం.రాము,మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, తెల్లం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్ సెలక్షన్స్

శాలాంధ్ర-చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చిడుమూరు జీపీ నరసింహపురం ఎ హెచ్ యస్ బాలుర స్కూలులో సోమవారం మండల స్థాయి సెలక్షన్ గేమ్స్ నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని స్కూల్స్ విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్, తదితర పోటీల్లో సెలక్షన్స్ గేమ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రాంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణకుమారి, స్కూల్ హెచ్ యం, వెంకటనారాయణ, పీడీ, ప్రసాద్, పీడీ, ఇంద్రరెడ్డి, శ్రీను, రమేష్, భద్రమ్మ, సుహాసిని, నాయకులు జయరాజు, మల్లయ్య, సీతారామయ్య, వార్డెన్, రవి హెల్త్, ధర్మేంద్ర, రాజమ్మ, ఆశ, భద్రమ్మ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు సబ్ కలెక్టర్‌గా ఫర్ మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు సబ్ కలెక్టర్ గా ఫర్ మాన్ అహ్మద్ ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ చింతూరులో తొలిసారిగా సబ్ కలెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. సమస్య ఏదైనా తమ దృష్టికి తీసుకువస్తే త్వరగా పరిష్కరించటానికి కృషి చేస్తానన్నారు. ఐటిడిఏ గిరిజన ప్రాంతంలో డెంగీ మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని డాక్టర్ల కొరతను తీర్చాలని విలేకరులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణం ,రోడ్ల దుస్థితిని సబ్ కలెక్టర్‌కు విలేకరులు వివరించారు. అన్నింటిని త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తానని సబ్ కలెక్టర్ తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర - పి గన్నవరం : క్రీడలు మానసిక ఉల్లసానికి దోహదపడతాయని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పి గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన పి. గన్నవరం నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారిని కొనా హెలినా, పాఠశాల డిఎస్వి ప్రసాద్, పాఠశాల మానిటరింగ్ కమిటీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు, పి.గన్నవరం సొసైటీ చైర్మన్ యన్నాబత్తుల ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలలో పూర్ణసూర్య సత్తా



విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరంలోని సాయి తేజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎ. పూర్ణ సూర్య మండల, నియోజకవర్గస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో సత్తా చాటాడు. ఈ మేరకు పూర్ణ సూర్య జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సాయి తేజ విద్యాసంస్థల చైర్మన్ ఏవిఆర్ హనుమాన్, ప్రిన్సిపల్ సుంకర వెంకటకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు, కె.రాజేంద్ర, అనిల్, దుర్గారావు పూర్ణసూర్యను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం

విశాలాంధ్ర - కాజులూరు : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ దళితుల అభివృద్ధిని ప్రభుత్వ అడ్డుకుంటున్నదని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పు మిల్లి గ్రామంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సలాది వీరబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సలాది వీరబాబు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మారక చిహ్నాలను ఐదు ప్రదేశాలుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వాటికి పంచ తీర్థాలుగా నామకరణం చేసి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుణ్యమంతుల శివాజీ, పోలిశెట్టి శ్రీనివాస్, నిమ్మల రాజేష్, కుంటముక్కల మహేంద్ర కుమార్, నరాల వెంకటరమణ, కొప్పన లక్ష్మి, తలాటం అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

కైకరం విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం హైస్కూల్ విద్యార్థులు 50 మంది జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం టీవీ రామకృష్ణ సోమవారం తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల సోమవారం విద్యార్థులను హెచ్ఎం రామకృష్ణ, పిడిలు పాపాయమ్మ, సుధ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి సుబ్బారావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి శ్రీనివాస్, మానవతా సంస్థ రీజినల్ చైర్మన్ పుప్పాల గోపి అభినందించారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలి

విశాలాంధ్ర -భీమవరం: అంబేద్కర్ సెంటరులో తొలగించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అదే స్థానంలో నిర్మించాలని దళిత సంఘాలు, వామపక్షాలు డిమాండ్ చేశాయి. శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన నేపథ్యంలో సోమవారం దళిత సంఘాలు, వామపక్షాలు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబెద్కర్ విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే నెలకొల్పాలని డిమాండ్ చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ మాట్లాడుతూ సుందరీకరణ పనుల్లో భాగంగా ఆయన విగ్రహాన్ని తొలగించామని త్వరలో కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు లంక కృష్ణమూర్తి, దళిత జెఎసి నాయకులు గంటా సుందర్ కుమార్, శిరింగుల వెంకటరత్నం, పాలపర్తి జోనా, పట్టెం శుభాకర్, కాటూరి నరసింహ మూర్తి, పెనుమాల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ విద్యార్థులకు సూచన

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఐటిఐ కళాశాలల్లో 2014-22 విద్యా సంవత్సరాలలో ఐటిఐ లో వివిధ ట్రేడ్ లలో శిక్షణ పొంది పరీక్షలు రాయనివారు, ఫెయిల్ అయిన విద్యార్థులు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కోర్సులు పూర్తి చేసుకునేందుకు అవకాశం కల్పించిందని ముదినేపల్లి ఎస్పిఎం ఐటిఐ ప్రిన్సిపాల్ కె. సత్యనారాయణ తెలిపారు.అభ్యర్థులు ఫీజు చెల్లించి పరీక్షలు రాసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9000620922, 9959350388 సెల్ నంబర్లకు సంప్రదించాలని వివరించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలో రాజవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, సిసి రహదారులను పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు, ఎంపీ కోటగిరి శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమల రామారావు, రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, మాజీ సర్పంచ్ పాముల నాగ మునిస్వామి, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరిట్ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగులు ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు : అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ గ్రేడ్-2 సూపర్‌వైజర్ పరీక్షల్లో మెరిట్‌లో వచ్చిన వారికి నోటిఫికేషన్ ప్రకారం నియామకాలు చేపట్టాలని కోరుతూ నల్లజర్ల ప్రాజెక్ట్ పరిధిలోని అభ్యర్థులు సోమవారం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. నల్లజర్ల సీడీపీవో స్వరాజ్యలక్ష్మిని కలసి మెరి ట్లో మార్కులు సాధించిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలంటూ కోరుతూ నల్లజర్ల, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం మండలాలకు చెందిన పలువురు మెరిట్ అభ్యర్థులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెరిట్ అభ్యర్థులు అన్ని సీడీపీవో కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చారు.

జ్యోతికశ్రీకి నగదు బహుమతి

విశాలాంధ్ర- తణుకు : పూర్వ విద్యార్థిని, క్రీడాకారిణి డి.జ్యోతికశ్రీ కి స్థానిక మాంటి స్సోరి స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు 50 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. సోమవారం సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థిని భారతదేశం తరుపున 61 వ జాతీయ అథ్లెటిక్స్ విభాగంలో గోల్డుమెడల్, అక్టోబర్ 2022 గుజరాత్ లో జరిగిన పోటీల్లో బ్రాస్, సిల్వర్ మెడల్స్ సాధించి భారత్ ఒలింపిక్స్ లో పాల్గొనడానికి సన్నదం అవుతున్న క్రీడాకారిణి అయిన జ్యోతిశ్రీ ను దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించి 50వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనకు 11 ఫిర్యాదులు

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్ సోమవారం భీమవరం పెద అమీరం పోలీసు క్యాంపు కార్యాలయంలో స్పందన నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 11 ఫిర్యాదులు రాగా వాటిలో సివిల్ వివాదాలకు సంబంధించి-5 కుటుంబ తగాదాలు-3,ఇతర సమస్యలకు సంబంధించినవి 3 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-నూజివీడు : పోలీసు అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నూజివీడులో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులు స్వయంగా రక్తదానం చేసి ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఏడాది అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల రక్షణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వచ్చిన యువతకు, సహకరించిన ఏరియా ఆసుపత్రి సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

వాహనాల వేలంతో రూ.6.53 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-నూజివీడు :నూజివీడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో దాడులలో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు.ఈ వేలంలో 45 వాహనాలకు గాను 39 వాహనాలు అమ్మకం జరిగాయి.ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఎక్కువగా వుండడం వల్ల 6 వాహనాలను కొనుగోలు చేయడానికి వేలందారులు ముందుకు రాలేదు.వేలంలో అమ్మకం జరిగిన 39 వాహనాలకు రూ.6.53 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలియజేశారు.ఈ వేలంలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ జి.అమర్‌బాబు,ఎస్ఇబి ఇన్స్‌పెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం ఇందిరాగాంధీ

విశాలాంధ్ర- ఉండి : మహిళలు ఇంటికే పరిమితమై రోడ్ల మీదకు రావాలంటే ఇబ్బంది పడుతున్న రోజుల్లో మహిళలకు ఆదర్శంగా కీ.శే. ఇందిరాగాంధీ భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొని తన సత్తా చాటారని కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి, పీసీసీ డెలిగేట్ వేగేసిన వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా ఉండి మండలం ఉండి పెద్ద వంతెన సెంటర్లో సోమవారం ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ కృషి ఎనలేనిది

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మండలంలోని బోర్నగూడెం ఆశ్రమ హై స్కూలులో ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ సమఖ్యత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు, స్వాతంత్ర్య అనంతరం భారతదేశాన్ని ఐక్యత గాఉంచేందుకు రాచరిక సంస్థానాల విలీనానికి వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, జాతీయ సమైక్యత పట్ల ఆయన నిబద్ధత రాజీలేనిదని,అందుకే అతడు భారతదేశ ఉక్కుమనిషి అయ్యాడని, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దుంప వరప్రసాద్, బొడారపు కృష్ణ, విజయబాబు,గంగన్నదొర, సతీన్,పాపారావు,పాండు సత్యనారాయణ తదితర ఉపాధ్యాయ, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతూరులో : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఓఎస్డి జి కృష్ణ కాంత్ , చింతూరు సబ్ డివిజన్ ఎఎస్‌పి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం సోమవారం నిర్వహించారు. చింతూరుపోలీస్ స్టేషన్ నుండి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. చింతూరు సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి దేశ ఐక్యత నినాదాలతో విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 42 బెటాలియన్ డిఎస్పి దివాకర్, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది , జూనియర్ కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు **చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో** :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దివస్ వేడుకలను పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ , ఇతర సిబ్బంది సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లోను స్వాతంత్ర్యం తరువాత జరిగిన అనేక పరిణామాల్లో జాతీయ ఐక్యతను కాపాడటానికి వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన వల్లభాయ్ పటేల్ కష్టపడి బారిస్టర్ చదువుకొని దేశానికి మొదటి హోంమంత్రి గా పనిచేసారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై. పద్మ, కె.శైలజ, ఎస్.అప్పనమ్మ, కె. శకుంతల, జి. హారతి, రాజబాబు, ఆర్. మౌనిక, పి. గౌతమి, రవికుమార్, సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గండేపల్లిలో: గండేపల్లి మండలం సూరంపాలెంలో ఉన్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినోత్సవం నిర్వహించారు. ముందుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ఎస్ఆర్‌కె ప్రసాద్, ఇతర ఉద్యోగులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఉద్యోగులందరి చేత వల్లభాయ్ పటేల్ స్ఫూర్తికి, ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉద్యోగు లందరూ ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నరసింగరావు, కుమార్, ప్రకాష్, వీరేంద్ర, మూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో :గండేపల్లి మండలంలోని ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ , ఫార్మసి కళాశాలల గ్రంథాలయ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ (148వ) జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. మొదట భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జవేరిభాయ్, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పటేల్ స్వాతంత్ర్య అనంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర మంత్రి మండలిలో హోంశాఖ మంత్రిగా, ఉప ప్రధానమంత్రి గాను బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరుగాంచిన పటేల్ ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు వెళ్లాలని తెలిపారు. డాక్టర్ రమేష్ ఆదిరెడ్డి మాట్లాడుతూ జాతీయ నాయకుల చరిత్ర ప్రతి విద్యార్థి కూలంకషంగా తెలుసుకుని వారి త్యాగాలను స్మరిస్తూ వారి అడుగు జాడలలో పయనించాలని సూచించారు. డాక్టర్ దోలా సంజయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పోరాడి, సంస్థానాలు భారతదేశంలో విలీనం చేయడంలో ఎంతో కృషి చేసిన యోధుడు అని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కె. రవిశంకర్, డాక్టర్ డి సతీష్ కుమార్, డీన్‌లు జెడి వెంకటేష్, డాక్టర్ కుమార్, గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు బి. రాంబాబు, జె. శ్రీనివాసరావు, రఘునందన్, పిజికల్ డైరెక్టర్ విహెచ్ మురళీ మోహన్, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లులో : మండలంలోని చంద్రవరం శాఖా గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతినిసోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి ఎంపీ యూపీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పొన్నంపల్లి శ్రీనివాసరావు, గ్రంథ పాలకులు కె. సుమన్ కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లా డుతూ ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కు భారత దేశ చరిత్రలో ఒక మహోన్నత స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుల సుమన్ కుమార్ ఉపాధ్యాయులు నెక్కంటి శ్రీనివాసరావు ఎన్ రాధాకృష్ణ సచివాలయం సెక్రటరీ సుజాత, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రదీప్, అనూష దేవి, విద్యార్థిని విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అనపర్తిలో: స్వతహాగా న్యాయవాది అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి ఉక్కు మనిషిగా పేరొందారని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని రామవరంలో వివిధ వర్గాల ఉద్యోగులు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు జాతీయ ఐక్యత దినోత్సవ ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశాన్ని సంఘటితం చేసిన మహనీయుడు, ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి గోవిందరెడ్డి, సచివాలయ కార్యదర్శులు పీవీ కృష్ణారెడ్డి, రామ్మోహన్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో : మండలంలో కూనవరం గ్రామ సచివాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిర్తిపాడు గ్రామంలో ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యర్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర నరసింహారావు, ఎంపీటీసీ నారాయణ, బజన శ్రీనివాస్, అసోసియేట్ డీన్ శ్యామ్ రాజ్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళపూడిలో: రగోలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని జాతీయ సమైక్యతా దినంగా పాటించి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డిడి రావు విద్యార్థులకు జాతీయ సమైక్యతా దినంగా పటేల్ జయంతిని నిర్వహించుటకు గల కారణాలు, పటేల్ జీవితం, భారత దేశానికి చేసిన సేవ వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, సచివాలయ సిబ్బంది ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, రామస్వామి తదితరులు ఉన్నారు.

గోపాలపురంలో : భారతదేశ ఉక్కుమనిషి పేరుతో దేశానికి సేవలందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం దేశం గర్వించదగ్గ విషయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి కొనియాడారు. సోమవారం స్థానిక గురుకుల కళాశాల విద్యార్థిని విద్యార్థులతో సమావేశం నిర్వహించి దేశ స్వాతంత్ర కొరకు ఏకత్వాన్ని సాధించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను వివరించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులచే రాజ్యం పాలెం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులచే ఆయా గ్రామాల్లో ర్యాలీ మానవహారం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినిలతో ర్యాలీ నిర్వ హించి చెక్ పోస్ట్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుమారి, ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ రాజంపాలెం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, విజయ కుమారి, సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-నిడమర్రు: మండల కేంద్రమైన నిడమర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు హెచ్ ఎం యర్రంశెట్టి శేషగిరిరావు సోమవారం తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల నుంచి జంక్షన్ వరకు సమైక్యతా ర్యాలీ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివాలాల్, లక్ష్మీనారాయణ, అప్పారావు, రామారావు, రవి, శ్రీనివాస్, ప్రసాద్, రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో : ఉంగుటూరులో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు సోమవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో బందారు సింధు, ఉప సర్పంచ్ జగదీష్ , ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, ఉప సర్పంచ్ పాతూరు జగదీష్, పంచాయతి కార్యదర్శి కేవి గిరిధర్ , పంచాయతీ వారి సభ్యుల,సచివాలయం, పంచాయతీ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు. గోపీనాథ్ పట్నంలో, ఏ గోకవరం, నారాయణపురం, చేబ్రోలు గ్రామాలలో ఆయా సర్పంచులు, కార్యదర్శి ఆధ్వర్యంలో పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జీలుగుమిల్లిలో: జీలుగుమిల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి జీలుగుమిల్లి మండల ప్రత్యేక అధికారి పీవీఎస్ నాయుడు, ఎంపీపీ కోర్స పోసమ్మ, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పటేల్ చేసిన సేవానిరతి మరిచిపోలేనిదన్నారు. ఈసందర్భంగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల ఎంపీడీవో మంగతయారు,సర్పంచ్ చిర్రి జగదంబ,పంచాయితీ కార్యదర్శి పి అశోక్, కుమార్ ఎంఈఓ శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ మండల సీనియర్ నాయకు లు వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వన్ కే రన్ ర్యాలీ నిర్వహించారు.

కలిదిండిలో: దేశ సమైక్యతకు ఎనలేని కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎంపీపీ చందన ఉమా మహేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉక్కుమనిషి మాజీ కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు సఫలడయ్యారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తిని స్మరించుకోవడం మనందరి అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మసిముక్కుల. మారుతి ప్రసన్న, ఈవోపీఆర్డి శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ నీలి సుమన్, పంచాయతీ కార్యదర్శి ఆర్. వి ఉదయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో : స్థానికప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయసమైక్యత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్యాంబాబు పాల్గొని జాతిని ఏకం చేయడంలో, జాతీయ సమైక్యతను చాటడంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందిరా గాంధీ వర్ధంతి కూడా ఇదే రోజు కావడంతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈనెల 21 నుండి 31 వరకు జరగబోవు పోలీసుల అమరవీరుల సం స్మరణ వార్షికోత్సవంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్యాం బాబు, ఇతర అధ్యాపక బృందం,ఎన్. సి సి.మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్లోని పెంటపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ శాఖ సిబ్బంది ఎమ్మార్వో శేషగిరిరావు పెంటపాడు గాంధీ బొమ్మ సెంటర్లో సమైక్యత ర్యాలీ నిర్వహించి అమరవీరులైన జవానులకు జోహార్లు అర్పించారు

చెరువులో రొయ్యల అపహరణపై ఫిర్యాదు

విశాలాంధ్ర - ముదినేపల్లి : రొయ్యల చెరువుల్లో రాత్రివేళ గుర్తుతెలియని వ్యక్తులు లారీతో రొయ్యలు అపహరించుకు పోయినట్లు గుర్తించిన రైతు ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.మండలంలోని పెదగొన్నూరు గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రవణం శివప్రసాద్ కు చెందిన 3ఎకరాల రొయ్యల చెరువులో ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం రైతు చెరువు దగ్గరకు వెళ్లి చూడగా గట్ల వెంబడి రొయ్యలు కుప్పలుగా పడి ఉండడం లారీ వెళ్లిన గుర్తులు ఉండటంతో రొయ్యలు దొంగతనం జరిగి ఉన్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ సంఘటనపై ఎస్ఐ షణ్ముఖ సాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వార్డు కౌన్సిలర్‌కు అస్వస్థత

విశాలాంధ్ర - ఆకివీడు : ఆకివీడు నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్ మోపిదేవి సత్యవతి అస్వస్థత గురైంది. నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. విషయాన్ని గమనించిన మిగిలిన కౌన్సిలర్లు ఆమెకు సపర్యలు చేశారు.అనంతరం ఆకివీడు లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్సకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోపిదేవి సత్యవతిని నగర పంచాయతీ చైర్పర్సన్ జామి హైమావతి తో పాటు కమిషనర్ వెంకటేశ్వరరావు విప్ పదాల శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు వంగా జ్యోత్స్న దొడ్డి జగదీష్ తోపాటు జనసేన నాయకులు జుత్తుగ నాగరాజు తదితరులు పరామర్శించారు.

పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - కలిదిండి: పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం కలిదిండి సెంటర్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి విద్యార్థులతో కలసి ర్యాలీ చేశారు. అనంతరం సెంటర్ లో మానవహారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారంటే పోలీసు వ్యవస్థ వల్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వై. వి ఎల్ నాయుడు, సర్పంచి మసి ముక్కుల. మారుతి ప్రసన్న కలిదిండి, కైకలూరు, మండవల్లి, ఎస్సైలు ఏ. మణికుమార్, చల్లా. కృష్ణ, రామకృష్ణ, సిబ్బంది, మహిళా పోలీసులు, నీలపాల. వెంకటేశ్వరరావు, గుడివాడ. ఫణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పశువులు ఆరోగ్యంగా ఉంటే పాడి ఉత్పత్తి పెరుగుదల

విశాలాంధ్ర - లింగపాలెం : పశువులు ఆరోగ్యంగా ఉంటే పాల ఉత్పత్తి పెరుగుతుందని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి.ఆర్.ప్రసాద్ తెలిపారు. ధర్మాజీగూడెం పశువుల ఆసుపత్రిలో ఈయన సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

104 సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం : గ్రామీణ ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న 104 వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ జె. కల్పనారాణి తెలిపారు. టి నరసాపురం పంచాయతీలోని పుట్రేపు గ్రామంలో 104 వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్పనారాణి మాట్లాడుతూ 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

రోడ్డు నిర్మాణం చేతకాకపోతే రాజీనామాలు చేయండి

విశాలాంధ్ర - మండపేట : ఏడిద గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులకు ఏడిద మండపేట రోడ్డు నిర్మించడం చేత కాకపోతే తక్షణం రాజీనామాలు చేయడం మంచిదని ఏఐసీసీ సభ్యుడు, మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కామన ప్రభాకరరావు అన్నారు. నాలుగేళ్లుగా మండపేట నుండి దుళ్ల వరకూ ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు అధ్వాన్నంగా తయారై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏడిద రోడ్డులో సోమవారం ఆయన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు తక్షణం రోడ్డు పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మగ్గం జాకబ్ రాజు, వేమగిరి సురేష్ కుమార్, కుచ్చు బాబి, వల్లభదాసు చిన్న, కొడవళ్ళ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రత్నాజీకి ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర- చాగల్లు : చాగల్లు గ్రామానికి చెందిన దళితవాద కవి నేల పూరి రత్నాజీకి కవిసంధ్య వారి శిఖామణిప్రతిభా పురస్కారం2023కిగాను అందజేశారు. విజయవాడ బాలోత్సవ్ ప్రాంగణంలో సోమవారం జరిగిన శిఖా మణి గ్రంథాల ఆవిష్కరణ సభలో రత్నాజీ కొనసాగిస్తున్న అంబేద్కర్ వాద సాహిత్య సేవకు గుర్తింపుగా సన్మానించారు. ఈ సదస్సులో ప్రముఖ వ్యక్తి మండలి బుద్ధ ప్రసాద్ తో పాటుగా కవిసంధ్య సాహిత్య పత్రిక సంపాదకులు కవి శిఖామణి రత్నాజీని సన్మానించినట్టు తెలిపారు ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి, గూటం స్వామి,బరవే రాష్ట్ర కన్వీనర్ తంగిరాల సోనీ దాసరి సుబ్రహ్మణ్యం తదితరులు అభినందినవారిలో వున్నారు.

ఇందిరాగాంధీకి నివాళులు

విశాలాంధ్ర - గోపాలపురం : గరీబి హటావో నినాదంతో దేశ ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అని పిసిసి కార్యదర్శి బాబు జ్యేష్ఠ సతీష్ బాబు కొనియాడారు స్థానిక పెద్దగూడెంలో 38వ ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులర్పించారు అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా 19 బ్యాంకులను జాతీయం చేయడమే కాకుండా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు ఇందిరమ్మ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గన్ని రామారాయుడు, దాసరి కుటుంబరావు, మండల ఎస్సీ సెల్ చైర్మన్ కౌలురి బాబాజిరావు,బొబ్బర రాజేంద్ర,కౌలురి రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఇన్‌చార్జి పితాని పలువురికి పరామర్శ

విశాలాంధ్ర - కాట్రేనికోన : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గం ఇన్‌చార్జి పితాని బాలకృష్ణ సోమవారం కాట్రేనికోన శివారు సత్తమ్మ చెట్టు గ్రామానికి చెందిన గుత్తుల రత్నం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాట్రేనికోన గ్రామానికి చెందిన పితాని సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పల్లంకుర్రు శివారు గొల్ల గరువు గ్రామంలోఅనారోగ్యంతో మృతి చెందిన పెనుమత్స సత్యనారాయణ రాజు కుటుంబాన్ని పితాని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాట్రేనికోన మండల జనసేన అధ్యక్షులు మోకా బాల ప్రసాద్, మండల కార్యనిర్వాహక కార్యదర్శిసంసాని పాండురంగ రావు, మాజీ సొసైటీ అధ్యక్షులు శీలం సూర్యనారాయణ, మండల కార్యదర్శి పిల్లి గోపి, గిడ్డి పండు, ఓగూరి భాగ్యశ్రీ, గిడ్డి రత్నశ్రీ, నందిక ఈశ్వరరావు తదితర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రామారావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి గొల్లపల్లి

విశాలాంధ్ర - రాజోలు : ప్రముఖ న్యాయవాది యాలంగి రమేష్ తనయుడు యాలంగి సుమిత్ రామారావు 24వ జయంతిని సోమవారం రాజోలు బుడితివారి పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, రైతు సంఘం నాయకులు బోనం నాగేశ్వరరావు పాల్గొని సుమిత్రా రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ గంజి అనంతం అధ్యక్షతన ఈ కార్యక్రమంలో యాలంగి రమేష్ దుర్యోధనునిడి పాదయాత్రలో బానుమతిగా నాగమణి అలరించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం మాజీ జడ్పిటిసి మాకే దేవి వరప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి శ్రీనివాస్, ఏపుగంటి ఏడుకొండలు, గొలమందల సుభాష్, నాగలక్ష్మి, హరికృష్ణ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి సిహెచ్ సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

పాలనలో చరిత్ర తిరగ రాస్తున్న జగన్

విశాలాంధ్ర - రావులపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నూతన ఒరవడితో చరిత్ర సృష్టించారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం రావులపాలెంలో నిర్వహించిన గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్, ఎంపీపీ కర్రి లక్ష్మీ నాగదేవి వీర్రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి ప్రసన్నకుమార్, రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సఖినేటి వాకులరాజు, వెలగల సత్తిరెడ్డి, ఎంపిడివో జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్రేయపురం మండల ప్రత్యేక అధికారి రామారావు హౌసింగ్ నిర్మాణాలపై మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. నవరత్నాలు, పేదలందరికి ఇళ్ళు లే అవుట్లు మరియు సొంత స్థలములో మంజూరు అయిన లబ్దిదారులకు గృహముల నిర్మాణము పూర్తి చేయుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలనీ మరియు పియంఎవై గ్రామీణ్ 2021-22 సం.ములో మంజూరైన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ జియో ట్యాగింగ్ ఇతర పనులు పూర్తి చేయాలని, నవంబర్ నెలాఖరు లోపు బిబిఎల్ ఉన్న లబ్దిదారులను బిఎల్ స్టేజ్‌కి తీసుకురావలసిందిగా ఆర్ఎల్, ఆర్‌సి స్టేజ్‌లో ఉన్న ఇల్లు పూర్తి చేయవలసినదిగా తెలియజేసారు. ఈ సమావేశంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి నాతి బుజ్జి, తహశిల్దార్ అనిల్ కుమార్ శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్, (హౌసింగ్) శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్‌డబ్ల్యుఎస్) శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) ఎపియం, డిఆర్‌డిఎ, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : సెంట్రల్ విజిలెన్స్‌కమిషన్ ఆదేశాలమేరకు ఈ నెల 31నుంచి నవంబర్ 6వతేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ డీఎస్‌యూ నాగేశ్వరరెడ్డి తెలిపారు. తపాలాశాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, డిబేట్‌లు, సెమినార్‌లు నిర్వహిస్తామన్నారు. తపాలాశాఖలో పొందిన బ్యాంకింగ్ ఇన్సురెన్స్ సేవలకు ఖాతాదారుల మొబైల్‌కు మేసెజ్‌లు వస్తాయన్నారు. ఒకవేళ మేసెజ్ రానిపక్షంలో 7382401666 నెంబరుద్వారా ఖాతాలను వెరిఫికేషన్ చేసుకోవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఇందిరా వర్ధంతి

విశాలాంధ్ర - కాకినాడ : భారత తొలిప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటంవద్ద పార్టీనాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ దేశ తొలిప్రధానిగా దేశానికి ఎంతో సేవలందిచారని, రిజర్వేషన్లు అమలుచేసి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిందన్నారు. బ్యాంకులు జాతీయంచేసి పేదలులేని దేశంగా తీర్చిదిద్దినఘనత ఆమెకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు వల్లూరి రామ్మోహనరావు, పిట్టా అర్జున్, గో విందు, పులగల రాజు తదితరులు పాల్గొన్నారు.

హుండీల చోరీ

విశాలాంధ్ర - ఆకివీడు : ఆకివీడులో దేవాలయాల్లో హుండీలను దుండగులు చోరీ చేస్తున్నారు. ఆకివీడు శివారు దుంపగడప రైల్వే గేట్ ప్రాంతంలోని శ్రీ రాజరాజేశ్వరి సహిత మార్కండేయ స్వామి వారి ఆలయంలోని హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. సోమవారం తెల్లవారు జామున ఆలయానికి పూజా కార్యక్రమాలు నిమిత్తం వెళ్లిన అర్చకులు ఈ విషయాన్ని గుర్తించి కమిటీ సభ్యులకు తెలిపారు. హుండీలో సుమారు 15 వేల రూపాయలు వరకు ఉంటుందని భావిస్తున్నారు.